www.sakshieducation.com

ఇంటర్ మీడియట్ – మొదటి సంవత్సరం

వృక్షశాస్త్రం – నమూనా పత్రం-II

Time: 3Hours [Max.Marks: 60

గమనిక : ఈక్రింది సూచనలను జాగ్రత్తగా చదవండి

1) విభాగము **'ఎ'** లోని **అన్ని** ప్రశ్నలకు , విభాగము 'బి' లోని **ఎనిమిది** ప్రశ్నలలో ఏవైన ఆరింటికి ,విభాగము 'సి' లోని మూడు ప్రశ్నలకు ఏవైన **రెండింటికి** సమాధానములు వ్రాయుము .

2) విభాగము 'ఎ' లోని క్రమసంఖ్య 1 నుండి 10 వరకు గల ప్రశ్నలు "అతిస్వల్ప" సమదాన తరహావి , ఒక్కొక్క ప్రశ్నకు రెండు మార్కులు .ప్రతిసమాదానము 5 పంక్తులకు పరిమితము. ఈ ప్రశ్నలన్నింటికి తప్పనిసరిగా ఒకేచోట అదేవరుసలో సమాధానములు వ్రాయవలెను.

3) విభాగము 'బి' లోని క్రమసంఖ్య 11 నుండి 18 వరకు గల ప్రశ్నలు "స్వల్ప" సమదాన తరహావి. ఒక్కొక్క ప్రశ్నకు నాలుగు మార్కులు. ప్రతిసమాదానము 20 పంక్తులకు పరిమితము.

4) విభాగము 'సి ' లోని క్రమసంఖ్య 19 నుండి 21 వరకు గల ప్రశ్నలు "దీర్ఘ " సమదాన తరహావి. ఒక్కొక్క ప్రశ్నకు ఎనిమిది మార్కులు. ప్రతిసమాదానము 60 పంక్తులకు పరిమితము.

5) 'బి' మరియు 'సి ' విభాగాములలోని ప్రశ్నలకు అవసరమున్న చోట భాగములను గుర్తించి,పటములను గీయవలెను.

**విభాగము-A**

I. సూచన:అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. ప్రతి సమాధానము 5 పంక్తులకు పరిమితము

1) ఫ్లోరా (Flora)అంటే ఏమిటి ?

2) వ్యవసాయ భూములలో పంటల పెంపుదలకు సయనో బాక్టీరియమ్ లను ఉపయోగించడంలో ఇమిడి ఉన్న ఉద్దేశ్యం ఏమిటి ?

3) సైకస్ లోని ఫెర్న్ లక్షణాలను తెలపండి.

4) 'అండాన్యాసం' ను నిర్వచించండి. డయాంథస్ లో ఏ రకం అండాన్యాసం కనిపిస్తుంది ?

5) 'ఫలాంశం' ను నిర్వచించండి. ఏ మొక్కలో అది ఏర్పడుతుంది ?

6) సోలానమ్ నైగ్రమ్ అండాశయం సాంకేతిక వర్ణన ఇవ్వండి .

7) వృక్ష కణంలో రిక్తిక ప్రాముఖ్యం ఏమిటి ?

8) మధ్యపటలిక దేనితో ఏర్పడి ఉంటుంది ? దాని విధులు ఏ విధంగా ముఖ్యమైనవి ?

9) ఒక కణజాలంలో 1024 కణాలు ఉన్నచో, వాటిని ఎన్ని సూక్ష్మ సిద్ధబీజ మాతృకలు ఉత్పత్తి చేసి ఉండవచ్చు.

10) జనాభా, సముదాయాలను నిర్వచించండి.

**విభాగము-B**

**II.** ఈ క్రింది వానిలో ఏ **ఆరింటికైనను** సమాధానములు వ్రాయండి .ప్రతి సమాధానము 20 పంక్తులకు పరిమితము.

11) డైనోఫ్లాజెల్లేట్ ల గురించి క్లుప్తంగా తెలపండి.

12) ఎరుపు వర్ణ ,గోధుమ వర్ణ శైవలాల మధ్య తేడాలను తెలపండి.

13) అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలను గుర్తించండి. శాఖీయ ప్రత్యుత్పత్తిని కూడా ఒక రకమైన అలైంగిక ప్రత్యుత్పత్తి రకంగా ఎందుకు పరిగణిస్తారు ?

14) సౌలసేసి లోని ఆవశ్యక అంగాలను వర్ణింపుము.

www.sakshieducation.com

15) జంట త్వచాలతో ఆవరించబడిన రెండు కణాంగాల పేర్లు తెలపండి. వాటి విధులు తెలిపి, మరియు ఆ రెండింటికి భాగములు గుర్తించిన పటములు గీయండి.

www.sakshieducation.com

16) కేంద్రకామ్లాలు ద్వితీయ నిర్మాణాన్ని ప్రదర్శిస్తాయి. వాట్సన్ ,క్రిక్ నమూనా ద్వారా వివరించండి.

17) పరిచర్మం అంటే ఏమిటి ? ద్విదళ బీజ కాండంలో పరిచర్మం ఏ విధంగా ఏర్పడుతుంది?

18) నీటి మొక్కల అంతర్నిర్మాణ సంబంధమైన అనుకూలనాలను తెలపండి.

**విభాగము-C**

**III. ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.ప్రతి సమాధానము 60 పంక్తులకు పరిమితము.**

19) వేరు రూపాంతరమును నిర్వచించండి. వివిధ విధులను నిర్వర్తించడానికి వేరు ఏవిధంగా రూపాంతరం చెందిందో వివరించండి.

20) సూక్ష్మ సిద్ధబీజాశయ పటం గీచి కుడ్య పొరల గూర్చి క్లుప్తంగా .దానిని ఆవరించిన కుడ్య పొరలను గుర్తించండి , వ్రాయండి.

21) భాగాలను గుర్తించిన పటం సహాయంతో పృష్టోధర పత్రం అంతర్నిర్మాణాన్ని వర్ణించండి.

www.sakshieducation.com